రిపోర్టర్లు కావలెను
తొలి సమయం
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు సృష్టిస్తున్న 'తొలి సమయం' మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పిస్తోంది. రిపోర్టర్లు కావాలి.
ఇంకెందుకు ఆలస్యం...
9000689544, 7569944360 నంబర్లకు వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.

దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం! గమనం!!

సంపుటి : 02 సంచిక : 258 మంగళవారం 30-09-2025 ఎడిటర్ వేముల అయోధ్య రాములు పేజీలు : 6 వెల : 5/-

## రెండు గంటలు సలహా ఇచ్చి రూ. 11 కోట్లు తీసుకున్నా: ప్రశాంత్ కిశోర్ ఆసక్తికర వ్యాఖ్యలు



- ఇదీ... బీహార్ కుర్రాడి శక్తి అని వ్యాఖ్య
- వృత్తిపరమైన ఫీజులతోనే నిధులు సమకూర్చుకున్నానన్న ప్రశాంత్ కిశోర్
- ఆదాయపు పన్ను చెల్లించి పార్టీకి విరాళం ఇచ్చినట్లు వెల్లడి

2లో

## నేను పారిపోతానని ఎలా అనుకున్నారు?



- నేపాల్ మాజీ ప్రధాని కేపీ శర్మ ఓలీ
- దేశం విడిచి ఎక్కడకూ పారిపోనని ఓలీ స్పష్టీకరణ
- ఎలాంటి ఆధారం లేని ప్రభుత్వానికి దేశాన్ని అప్పచెబుతానా అని నిలదీత

2లో

## ఇటలీ ప్రధాని మెలోనీ పుస్తకానికి 'ముందుమాట' రాసిన ప్రధాని మోదీ



- ఇటలీ ప్రధాని మెలోనీ ఆత్మకథ 'ఐ యామ్ జార్జియా - మై రూట్స్, మై ప్రిన్సిపుల్స్' పేరుతో విడుదల కానున్న పుస్తకం
- మెలోనీపై మోదీ ప్రశంసల వర్షం
- భారత్, ఇటలీ దేశాల మధ్య బలపడుతున్న స్నేహ బంధానికి, ఇరు దేశాల ప్రధానుల మధ్య ఉన్న ప్రత్యేక అనుబంధానికి నిదర్శనం

2లో

# రణక్షేత్రంగా
# ఆదివాసి ధర్మయుద్ధ సభ..







- చత్తీస్గడ్ రాజస్థాన్, మహారాష్ట్ర ల ఓసీలు బీసీలుగా ఉన్న లంబాడాలు దొడ్డి దారిలో ఎస్ట్ సర్టిఫికెట్స్ సంపాదించి తమ సంఖ్యను పెంచుకున్నారని ఆరోపించిన జాక్
- మహారాష్ట్ర ఝూరండ్ చత్తీస్గడ్ మణిపూర్ లలో అక్రమ ఎస్టీ జాబితా పట్ల నడ్డి విరిచిన తీర్పులు ఇచ్చింది తర్వాత తెలంగాణలో కూడా అదే జరుగుతుందని, లంబాడాలు డిఫెన్స్ లో పడిపోయారని ఎద్దేవా చేసిన మాజీ ఎంపీ..
- ఆదివాసి జాక్ చైర్మన్ చుంచు రామకృష్ణ,
- ఆదిలాబాద్ మాజీ ఎంపీ సోయం బాబురావు
- తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మైపతి అరుణ్ కుమార్

2లో

"ప్రత్యేక ఆదిమ లక్షణాల, జీవన విధానాలుకలిగి,ఆడవుల్లో నివసించేవారినే ఆదివాసీలు అంటారని, , లంబాడాలు మొగల్, బ్రిటిష్ వాళ్లకు వస్తురవణా చేస్తూ, వ్యాపార రీత్యా రాజస్థాన్ నుండి వచ్చిన వలస సంచార జాతులు అని చెప్పిన హైమాన్ మానవ శాస్త్రవేత్త డ్వార్ఫ్, ప్రపంచ మేధావి, అంబేద్కర్ పైన్నే వక్రబాష్యాలకు తెర తీయడం అంటే చట్ట భద్దత లేదని స్వతహగా లంబాడాలు ఒప్పుకున్నట్లుగా భావించాలి అని, లంబాడాలు బ్రిటిష్ వాళ్లకు, మొగల్ చక్రవర్థులకు మందుగుండు, వంట సామాను, లవంగాలు,యాలకులు రవాణా చేస్తూ, దోపిడీలు చేసుకుంటూ, ఒక్కో సందర్బంగా, హత్యలకు పాల్పడిన నేరు చరిత్రలు కలిగిన లంబాడాలకు, ఎక్కడ కూడా ఆదివాసీలకు సారూప్యత లేదని కుండబద్దలు కొట్టారు ఆదివాసి 9 తెగల జాక్ చైర్మెన్ చుంచు రామకృష్ణ"




## తొలి సమయం ఎఫెక్ట్ బతుకమ్మ ఘాటులో మరమ్మతు పనులు ప్రారంభం



5లో



## కృష్ణా, గోదావరి జలాల్లో రాష్ట్ర హక్కులపై రాజీపడే ప్రసక్తి లేదు: ఉత్తమ్ కుమార్ రెడ్డి

- సాగునీటి వినియోగదారుల సంఘాల అంశాన్ని పరిశీలిస్తున్నామన్న మంత్రి
- సాగునీటి సంఘాలతో చెరువులు, కాలువలు నిర్వహించాలని సీఎం నిర్ణయించారని వెల్లడి
- అల్మట్టి ప్రాజెక్టు ఎత్తు పెంచారన్న కర్ణాటక నిర్ణానికి వ్యతిరేకంగా వాదనలు వినిపిస్తామన్న మంత్రి



హైదరాబాద్: కృష్ణా, గోదావరి జలాల్లో రాష్ట్ర హక్కులపై రాజీపడే ప్రసక్తి లేదని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ, సాగునీటి వినియోగదారుల సంఘాల అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోందని తెలిపారు. సాగునీటి సంఘాలతో చెరువులు, కాలువలను

మిగతా 2లో



2లో

## బాకీ కార్డుతో రేవంత్ సర్కార్‌ను భరతం పడతాం..

- ఎన్నికలు ఎప్పుడొచ్చినా గెలిచేది బీఆర్ఎస్ పార్టీనే : కేటీఆర్
- కాంగ్రెస్ మోసాలను ఎండగట్టేందుకు ప్రారంభించిన 'బాకీ కార్డు' ఉద్యమమే రేవంత్ సర్కార్ భరతం పట్టే బ్రహ్మాస్త్రమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. గల్లీ ఎన్నికలైనా, ఢిల్లీ ఎన్నికలైనా గెలిచేది బీఆర్ఎస్

## 42 శాతం రిజర్వేషన్ వల్ల ఎవరికీ నష్టం జరగదు..



2



2లో

## నగరవాసులకు గుడ్‌న్యూస్.. రూ.5కే భోజనం..

దిన పత్రిక తొలి సమయం



# రణక్షేత్రంగా

# ఆదివాసి ధర్మయుద్ధ సభ..







- చత్తీస్గడ్ రాజస్థాన్, మహారాష్ట్ర ల ఓసీలు బీసీ లుగా ఉన్న లంబాడాలు దొడ్డి దారిలో ఎస్ట్ సర్టిఫికెట్స్ సంపాదించి తమ సంఖ్యను పెంచుకున్నారని ఆరోపించిన జాక్
- మహారాష్ట్ర ఝూరండ్ చత్తీస్గడ్ మణిపూర్ లలో అక్రమ ఎస్టీ జాబితా పట్ల నడ్డి విరిచిన తీర్పులు ఇచ్చింది తర్వాత తెలంగాణలో కూడా అదే జరుగుతుందని, లంబాడాలు డిఫెన్స్ లో పడిపోయారని ఎద్దేవా చేసిన మాజీ ఎంపీ..
- ఆదివాసి జాక్ చైర్మన్ చుంచు రామకృష్ణ,
- ఆదిలాబాద్ మాజీ ఎంపీ సోయం బాబురావు
- తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మైపతి అరుణ్ కుమార్

"ప్రత్యేక ఆదిమ లక్షణాల, జీవన విధానాలుకలిగి,ఆడవుల్లో నివసించేవారినే ఆదివాసీలు అంటారని, , లంబాడాలు మొగల్, బ్రిటిష్ వాళ్లకు వస్తురవణా చేస్తూ, వ్యాపార రీత్యా రాజస్థాన్ నుండి వచ్చిన వలస సంచార జాతులు అని చెప్పిన హైమాన్ మానవ శాస్త్రవేత్త డ్వార్ఫ్, ప్రపంచ మేధావి, అంబేద్కర్ పైన్నే వక్రబాష్యాలకు తెర తీయడం అంటే చట్ట భద్దత లేదని స్వతహగా లంబాడాలు ఒప్పుకున్నట్లుగా భావించాలి అని, లంబాడాలు బ్రిటిష్ వాళ్లకు, మొగల్ చక్రవర్థులకు మందుగుండు, వంట సామాను, లవంగాలు,యాలకులు రవాణా చేస్తూ, దోపిడీలు చేసుకుంటూ, ఒక్కో సందర్బంగా, హత్యలకు పాల్పడిన నేరు చరిత్రలు కలిగిన లంబాడాలకు, ఎక్కడ కూడా ఆదివాసీలకు సారూప్యత లేదని కుండబద్దలు కొట్టారు ఆదివాసి 9 తెగల జాక్ చైర్మెన్ చుంచు రామకృష్ణ"





**తొలి సమయం డెస్క్ హైదరాబాద్ సెప్టెంబర్ 28:** భద్రాచలం, రాణి దుర్గవతి ప్రాంగణంలో సెప్టెంబర్ జరిగిన భద్రాచలం ధర్మయుద్ద సభలో ఆదివాసీ జాక్ చైర్మెన్ చుంచు రామకృష్ణ మాట్లాడుతూ.ప్రాంగణం సింహ బాగాన్ని ఆదివాసీ మహిళలే నిండి పోయారు అని అందుకే అగ్బర్ ను మూడుసార్లు ఓడించిన రాణి దుర్గావతి పేరు పెట్టడాన్ని లంబాడాలు అర్ధం చేసుకోవాలి అన్నారు. లంబాడాలు ఆదివాసీలం అన్నదమ్ముల్లా కలిసి ఉండడం ఆశాస్త్రియం, సత్య దూరం అని నిప్పులు 1921 నుండి 1976 అక్రమంగా ఎస్టీ జాబితా లోకి ప్రవేశ్యం చేసినతీరు చారిత్రక ఆధారాలను విప్పి చెప్పారు సంప్రదాయాలు ఆహార అలవాట్లు మొత్తంగా ఆదివాసీలకు ఏమాత్రం సంబందం లేని లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తీసెయ్యాలని డిమాండ్ చేసారు 1917 నుండి సుప్రీం కోర్టు ద్వారా కేంద్రరాష్ట్ర ప్రభత్వాలకు తెలియజేస్తున్నామని అన్నారు, వివిధ రాష్ట్రాల మహారాష్ట్ర, చత్తీస్గడ్ రాజస్థాన్ రాష్ట్రాల్లో బీసీ ఓసీ ఉన్న లంబాడాలు దొడ్డి దారిన ఫోర్జిరి, దొంగ సర్టిఫికెట్స్ తో దుమ్ముగూడెం, చర్ల, భద్రాచలం, గోదావరి పరివాహక ప్రాంతాల్లో తిష్ట వేసి ఉద్యోగాలు సంపాదించారని ఆరోపించారు,

మాజీ ఎంపీ సోయం బాబు రావు మాట్లాడుతూ. మహారాష్ట్ర, జారండ్ చత్తీస్గడ్ మణిపూర్ లలో అక్రమ ఎస్టీ ల పట్ల సుప్రీం కోర్టు నడ్డి విరిచి తీర్పులు ఇచ్చింది అన్నారు, తెలంగాణ లో అదే తీర్పు రాబోతుందని అన్నారు లంబాడాలు బెదిరింపులకు పాల్పడితే బయపడి ఊరకుంటాం అనుకుంటే పొరపాటు అన్నారు. ఆదివాసీల్లో కోవర్టులు ఉన్నారు అ వాళ్ళను ఓ కంట కనిపెట్టాలి అని జాక్ కు పిలుపు నిచ్చారు, ఉద్యమ సారధిగా రామకృష్ణకు సరియైన సమయంలో సరియైన నిర్ణయం తీసుకోవడాన్ని ఆహ్వానిస్తున్నానని, అన్నారు.ఎల్లవేళలలో ఉద్యమానికి అండగా ఉంటాను అన్నారు. ఈ కార్యక్రమం లోతుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మైపతి అరుణ్ కుమార్ మాట్లాడుతూ.. అక్రమంగా ఓటు బ్యాంక్ ను కూడగట్టుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి మేమే అని వ్యూహాత్మక అడుగులు వేస్తున్న లంబాడాల పై ఆదివాసీల ధర్మపోరాటానికి తెలంగాణ సబ్బండ సమాజం సపోర్ట్ చెయ్యాలని కోరారు, ఒకవేళ సహకారం చేయకపోతే.. 5వ షెడ్యూల్ లో ఉన్న వనరుల తరలింపు విద్యుత్,నీటి తరలింపు అక్రమ ఇసుక వంటి వాటిని అడ్డుకుంటాం అన్నారు, దేశంలో ఆదివాసీల పై జరిగిన ప్రతి యుద్ధంలో అంతిమంగా ఆదివాసీలే విజయం సాధించారు, అని లంబాడాలు తెలుసు కోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఎమ్మెల్యే సతీమణి తెల్లంసీతమ్మ, మాజీ ఎమ్మెల్యే పొదెం, వీరయ్య, పినపాక మాజీ ఎమ్మెల్యే నగేష్, ఆధార్ సొసైటీ సుప్రీంకోర్టు మెంబర్స్ పోడియం బాలరాజు. రిటైర్డ్ ఇంజనీర్ మెట్ల పాపయ్య ఆధార్ సొసైటీ రిటైర్డ్ అధికారి కల్తి వీరమల్లు కల్లూరి విజయబాబు ఆదివాసి ఉద్యమ జాతీయ సమన్వయకర్త జే జే రాంబాబు ఏ ఈ డబ్ల్యూ సి ఏ జనరల్ సెక్రెటరీ గెడం జనార్ధన్ రిటైర్డ్ డిఎస్పి కురుసం సీతారాములు అనకా దేవేందర్ రాజ్ గోండ్ ఆరెం, పాపారావు పూనెం శ్రీనివాస్, కొర్స నరసింహమూర్తి సిద్ధబోయిన జగ్గారావు మహిళా శక్తి ప్రతినిధులు కొంద్రు సుధారాణి, ఇరుప అనసూయ, లక్ష్మి బట్టు విజయ గాంధీ పూనెం కృష్ణ వట్టం సుభద్ర,తదితరులు పాల్గొన్నారు

## ఇటలీ ప్రధాని మెలోనీ పుస్తకానికి 'ముందుమాట' రాసిన ప్రధాని మోదీ

భారత్, ఇటలీ దేశాల మధ్య బలపడుతున్న స్నేహ బంధానికి, ఇరు దేశాల ప్రధానుల మధ్య ఉన్న ప్రత్యేక అనుబంధానికి నిదర్శనంగా ఓ ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీ రాసిన ఆత్మకథకు భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రత్యేకంగా 'ముందుమాట' రాశారు. అంతేకాదు, 'ఆలోచనలను, హృదయాన్ని ఏకం చేసే అసాధారణ రాజకీయ నాయకురాలు' అంటూ ఆమెపై ప్రశంసల వర్షం కురిపించారు. ఆ పుస్తకాన్ని తన ప్రసిద్ధ రేడియో కార్యక్రమం 'మన్ కీ బాత్' (హృదయంలోని ఆలోచనలు)తో పోల్చి అరుదైన గౌరవాన్ని అందించారు.

భారత్‌లో 'ఐ యామ్ జార్జియా – మై రూట్స్, మై ప్రిన్సిపుల్స్' పేరుతో విడుదల కానున్న ఈ పుస్తకానికి మోదీ రాసిన ముందుమాట వివరాలను ఇటలీకి చెందిన 'అడ్న్‌క్రోనోస్' వార్తా సంస్థ వెల్లడించింది. "సంస్కృతీ సంప్రదాయాల పరిరక్షణ, సమాజ బలం, మహిళా శక్తిని గౌరవించడం వంటి అంశాలు రెండు దేశాల మధ్య ఉన్న బలమైన బంధానికి పునాదులు" అని మోదీ పేర్కొన్నట్లు తెలిపింది. ఈ పుస్తకం సమకాలీన రాజకీయ నాయకురాలిగా, దేశభక్తురాలిగా మెలోనీ స్ఫూర్తిదాయక గాథను వివరిస్తుందని తాను విశ్వసిస్తున్నట్లు మోదీ అన్నారు.

ప్రధాని మోదీ తన పట్ల చూపిన ఆదరణపై జార్జియా మెలోనీ స్పందించారు. "ప్రధాని నరేంద్ర మోదీ మాటలు నన్ను ఎంతగానో గౌరవించాయి, నా హృదయాన్ని తాకాయి. ఆయన పట్ల నాకూ అంతే ప్రగాఢమైన గౌరవం ఉంది. ఈ భావాలను నేను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. ఇది మన దేశాల మధ్య ఉన్న బలమైన బంధానికి నిదర్శనం" అని ఆమె చెప్పినట్లు ఇటలీ మీడియా పేర్కొంది.

## బాకీ కార్డుతో రేవంత్ సర్కార్‌ను భరతం పడతాం..

కాంగ్రెస్ మోసాలను ఎండగట్టేందుకు ప్రారంభించిన 'బాకీ కార్డు' ఉద్యమమే రేవంత్ సర్కార్ భరతం పట్టే బ్రహ్మాస్త్రమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. గల్లీ ఎన్నికలైనా, ఢిల్లీ ఎన్నికలైనా గెలిచేది బీఆర్ఎస్ పార్టీయేనని స్పష్టం చేశారు. తెలంగాణలోని సబ్బండ వర్ణాలు తిరిగి కేసీఆర్‌నే ముఖ్యమంత్రిగా కోరుకుంటున్నాయని అన్నారు. సోమవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ప్రదీప్ చౌదరి, కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

%ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. తాము ఇచ్చిన హామీలను ప్రజలు మరిచిపోయారన్న భ్రమల్లో కాంగ్రెస్ నేతలు ఉన్నారని కానీ ప్రజలకు అన్నీ గుర్తున్నాయని తెలిపారు. కాంగ్రెస్ అబద్ధపు హామీలను గుర్తుచేయడానికే 'కాంగ్రెస్ బాకీ కార్డు' ఉద్యమాన్ని ప్రారంభించామని పేర్కొన్నారు. కాంగ్రెస్ అభయహస్తం ఆ పార్టీ పాలిట భస్మాసుర హస్తంగా మారిందని విమర్శించారు. ఈ బాకీ కార్డే కాంగ్రెస్ పతనాన్ని శాసిస్తుందన్నారు.రోమ్ నగరం తగలబడుతుంటే నీరో చక్రవర్తి ఫిడేల్ వాయించుకున్నట్టుగా, హైదరాబాద్ నగరం సమస్యలతో ఆగమాగం అవుతుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొత్త నగరం కడతానంటూ ఊదరగొట్టే ఉపన్యాసాలు ఇస్తున్నారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. రేవంత్ ప్రభుత్వ అసమర్థతతో హైదరాబాద్‌లో చెత్త తీసేవారు కరువయ్యారని, డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నాయని, వీధి దీపాలు వెలగడం లేదని మండిపడ్డారు. ఉన్న నగరాన్ని ఉద్ధరించలేని వారు కొత్త నగరం కడతామని ఫోజులు కొట్టడం హాస్యాస్పదంగా ఉందన్నారు.

## కృష్ణా, గోదావరి జలాల్లో రాష్ట్ర హక్కులపై రాజీపడే ప్రసక్తి లేదు: ఉత్తమ్ కుమార్ రెడ్డి

నిర్వహించాలని ముఖ్యమంత్రి నిర్ణయించారని ఆయన వెల్లడించారు. స్థానిక సంస్థల ఎన్నికల అనంతరం దీనిపై నిర్ణయం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.మొదట చెరువులతో ప్రారంభించి పెద్ద ప్రాజెక్టుల వరకు విస్తరిస్తామని ఆయన తెలిపారు. ప్రతి సంఘానికి నీటి పారుదల శాఖ నుంచి ఒక అధికారి కన్వీనర్‌గా ఉంటారని వెల్లడించారు. రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్, సభ్యులతో చర్చించిన తర్వాత సంఘాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. అల్మట్టి ప్రాజెక్టు ఎత్తు పెంచాలన్న కర్ణాటక నిర్ణయానికి వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో వాదనలు వినిపిస్తామని ఆయన అన్నారు.తుమ్మిడిహట్టి ఆనకట్ట కోసం సవరణలతో డీపీఆర్ సిద్ధం చేస్తామని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. కేబినెట్ ఆమోదం తర్వాత ఎస్ఎల్‌బీసీ సొరంగం పనులు చేపడతామని మంత్రి పేర్కొన్నారు. ప్రాజెక్టులపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇష్టారీతిన మాట్లాడుతున్నారని విమర్శించారు. రాజకీయ లబ్ధి కోసం అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. అల్మట్టి ఎత్తు పెంచవద్దనే అంశంపై సుప్రీంకోర్టులో స్టే ఉందని తెలిపారు.అల్మట్టి ఎత్తు పెంపునకు తాము వ్యతిరేకమని ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ వేస్తామని తెలిపారు. వాదనలు వినిపించడానికి సీనియర్ న్యాయవాది వైద్యనాథన్‌ను నియమించినట్లు చెప్పారు. కాంగ్రెస్ హయాంలోనే కృష్ణా, గోదావరి జలాల్లో రాష్ట్రానికి న్యాయం జరుగుతుందని అన్నారు. రేపు ఢిల్లీకి వెళ్లి కేంద్రమంత్రిని కలుస్తానని చెప్పారు.

## నేను పారిపోతానని ఎలా అనుకున్నారు?: నేపాల్ మాజీ ప్రధాని కేపీ శర్మ ఓలీ

తాను దేశం విడిచి ఎక్కడకీ పారిపోనని నేపాల్ మాజీ ప్రధాని కేపీ శర్మ ఓలీ స్పష్టం చేశారు. ఇటీవల జెన్ జెడ్ ఆందోళనల నేపథ్యంలో ఆయన దేశం వీడి వెళ్ళనున్నట్లు ప్రచారం జరగడంతో ఆయన స్పందించారు. ఎటువంటి ఆధారం లేని ఈ ప్రభుత్వానికి దేశాన్ని అప్పగించి తాను పారిపోతానని ఎలా అనుకుంటున్నారని ఆయన ప్రశ్నించారు. ప్రస్తుత ప్రభుత్వం తన భద్రతను, అధికారిక హక్కులను రద్దు చేయడానికి ప్రయత్నిస్తోందని ఆయన ఆరోపించారు.ఎవరికీ భయపడేది లేదని, దేశంలోనే ఉండి రాజకీయ పోరాటాన్ని కొనసాగిస్తానని ఆయన స్పష్టం చేశారు. దేశంలో శాంతిభద్రతలు, రాజ్యాంగ పరిపాలనకు ఎటువంటి చట్టబద్ధత లేదని ఆయన విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వం ప్రజల తీర్పుతో కాకుండా విధ్వంస శక్తుల ద్వారా అధికారంలోకి వచ్చిందని ఆయన మండిపడ్డారు. ఇప్పటికీ తనకు బెదిరింపు సందేశాలు వస్తున్నాయని అన్నారు.

నిరసనకారులు తన నివాసాన్ని ధ్వంసం చేయడంతో ప్రస్తుతం గుండు ప్రాంతంలోని అద్దె ఇంటిలో నివాసం ఉంటున్నట్లు తెలిపారు. నేపాలీ కాంగ్రెస్ అధ్యక్షుడు సహా పలువురి పాస్‌పోర్టులను నిలిపివేయాలని తన నేతృత్వంలోని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్లు వస్తున్న వార్తలు అవాస్తవాలని ఆయన స్పష్టం చేశారు.

## 42 శాతం రిజర్వేషన్ వల్ల ఎవరికీ నష్టం జరగదు..

42 శాతం రిజర్వేషన్ వల్ల ఎవరికీ నష్టం వాటిల్లదని, స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్‌లకు అందరూ సహకరించాలని తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. 50 శాతం రిజర్వేషన్ పరిమితి గురించి కొందరు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని, మార్పులు చేసుకోవడానికి రాజ్యాంగం అవకాశం కల్పించిందని గుర్తుంచుకోవాలని ఆయన అన్నారు.

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయడానికి న్యాయపరంగా, చట్టపరంగా ప్రభుత్వం ముందుకు వెళుతుందని మంత్రి తెలిపారు. అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్లకు ప్రతిపక్ష పార్టీలు మద్దతు ఇచ్చాయని ఆయన గుర్తు చేశారు.ఇప్పుడు మాట మార్చకుండా సహకరించాలని ఆయన కోరారు. అందరి మద్దతుతోనే స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల అమలుకు ప్రభుత్వం ముందుకు వెళుతుందని ఆయన స్పష్టం చేశారు. ఇదే విషయాన్ని న్యాయస్థానంలో కూడా ప్రస్తావిస్తామని ఆయన అన్నారు.

## రెండు గంటలు సలహా ఇచ్చి రూ. 11 కోట్లు తీసుకున్నా: ప్రశాంత్ కిశోర్ ఆసక్తికర వ్యాఖ్యలు


బీహార్ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో జన్ సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిశోర్ కీలక వ్యాఖ్యలు చేశారు. "నేను ఒక రెండు గంటల పాటు సలహా ఇచ్చినందుకు రూ. 11 కోట్లు తీసుకున్నాను. ఇదీ... ఈ బీహార్ కుర్రాడి సత్తా" అని ఆయన అన్నారు. డొల్ల కంపెనీల ద్వారా తన పార్టీకి విరాళాలు వస్తున్నాయన్న ఆరోపణలపై ఆయన స్పందించారు.వృత్తిపరమైన ఫీజుల ద్వారానే తాను నిధులు సమకూర్చుకున్నానని ప్రశాంత్ కిశోర్ స్పష్టం చేశారు. జీఎస్టీ, ఆదాయపు పన్ను చెల్లించి తన సొమ్మును పార్టీకి విరాళంగా ఇచ్చానని ఆయన తెలిపారు. సందర్భంగా ఉపముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరిపై ఆయన తీవ్ర విమర్శలు చేశారు. 1995లో ఒక హత్య కేసులో ఆయనను దోషిగా తేలారని, ఆయనను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. అప్పట్లో తాను మైనర్‌ను అంటూ తప్పుడు పత్రాలు సమర్పించడం ద్వారా ఆయన శిక్ష నుండి తప్పించుకున్నారని ఆరోపించారు. పదో తరగతి కూడా పూర్తి చేయని సామ్రాట్ చౌదరి డిగ్రీ పట్టా పొందడం ఆశ్చరం కలిగిస్తోందని ఆయన అన్నారు.ప్రజలంతా తమ పిల్లలను ఎలా చూసుకోవాలో లాలూప్రసాద్ యాదవ్‌ను చూసి నేర్చుకోవాలని అన్నారు. ఆయన కుమారుడు తేజస్వి యాదవ్ తొమ్మిదో తరగతి కూడా పాస్ కాలేదని, కానీ బీహార్‌కు రాజును చేయాలని లాలూ ప్రసాద్ ఉబలాటపడుతున్నారని ఎద్దేవా చేశారు. సామాన్యుల పిల్లలు గ్రాడ్యుయేట్ చేసినా వారికి ఉద్యోగాలు రావడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

## నగరవాసులకు గుడ్‌న్యూస్.. రూ.5కే భోజనం..

గరీబి హటావో అనే నినాదంతో పేదరిక నిర్మూలనకు కృషి చేసిన ఇందిరమ్మ స్ఫూర్తితో ఆకలి బాధలు లేని హైదరాబాద్ లక్ష్యంగా ఇందిరమ్మ క్యాంటీన్ లు ఏర్పాటు చేసామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మోతినగర్, ఖైరతాబాద్ మింట్ క్యాంపస్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఇందిరమ్మ క్యాంటీన్ లను మేయర్ గద్వాల్ విజయలక్ష్మితో పాటు మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు.హైదరాబాద్ నగరవాసులకు తెలంగాణ ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది నగరం కొత్తగా మరికొన్ని ఇందిరమ్మ క్యాంటీన్‌లను అందుబాటులోకి తీసుకొచ్చింది. మోతినగర్, ఖైరతాబాద్ మింట్ క్యాంపస్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఇందిరమ్మ క్యాంటీన్ లను మేయర్ గద్వాల్ విజయలక్ష్మితో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యే దానం నాగేందర్ , జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్, జోనల్ కమిషనర్ లు బోర్కడే హేమంత్ సహదేవ్ రావు , అనురాగ్ జయంతి, అదనపు కమిషనర్ లు రఘు ప్రసాద్, పంకజ, స్థానిక కార్పొరేటర్లు పాల్గొన్నారు.ఈ క్యాంటీన్ లలో లబ్ధిదారులకు సబ్సిడీతో రూ.5కే అల్పాహారం, రూ.5, భోజనం అందించబడుతుంది. జీహెచ్ఎంసీ ఒక్కో అల్పాహారం పై రూ.14, భోజనంపై రూ.24.83 ఖర్చు చేయనుంది. దీంతో ప్రతి లబ్ధిదారునికి నెలకు సగటున సుమారు రూ.3 వేల వరకు ఆర్థిక ప్రయోజనం కలగనుంది. వీటి నిర్వాహణ బాధ్యతను హరే కృష్ణ హరే రామ పౌండేషన్ వీటి చూస్తుంది. ఇందిరమ్మ క్యాంటీన్ ల ద్వారా ఉదయం అందించే అల్పాహారం, మధ్యాహ్న భోజనంతో హైదరాబాద్ లో పేదలు, అడ్డా కూలీలు, ఆటో డ్రైవర్లు, చిరు వ్యాపారులు, అల్పదాయ వర్గాల వారు, నిరుద్యోగులకు ప్రయోజనం కలగనుంది.ఈ నూతన ఇందిరమ్మ క్యాంటీన్ ప్రారంభోత్సవం సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్, మేయర్ విజయలక్ష్మి, ఎంపీ, ఎమ్మెల్యే, జీహెచ్ఎంసీ అధికారులు లబ్ధిదారులకు స్వయంగా అల్పాహారం వడ్డించారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులు, లబ్ధిదారులతో కలిసి భోజనం చేశారు. వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. గరీబి హటావో అనే నినాదంతో పేదరిక నిర్మూలనకు ఇందిరమ్మ కృషి చేశారన్నారు.


దిన పత్రిక
తొలి సమయం
వాస్తవమే గమ్యం! గమనం!!
మంగళవారం 30 సెప్టెంబర్ 2025

## ఆర్టీసీ బస్టాండ్లకు, డిపోలకు మహర్దశ



తొలి సమయం, వనపర్తి, సెప్టెంబర్ 29. రాష్ట్రవ్యాప్తంగా బస్టాండ్లు, బస్ డిపోల పునరుద్ధరణ – ఆధునీకరణ, బలోపే తానికి రూ. 108 కోట్లు మంజూరు చేసిన తెలంగాణ సర్కార్. త్వరలోనే వనపర్తి డిపో, బస్టాండ్ తోపాటు పెబ్బేర్ బస్టాండ్ పునరుద్ధరణ పనులు ప్రారంభం. రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు మాన్యశ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారికి, రాష్ట్ర రవాణా శాఖ మాత్యులు శ్రీ పొన్నం ప్రభాకర్ గారికి కృతజ్ఞతలు తెలియజేసిన వనపర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆర్టీసీ బస్టాండ్లు, బస్ డిపోల పునరుద్ధరణ, ఆధునీకరణ కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 108 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు వనపర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.ఇందులో భాగంగా వనపర్తి బస్టాండు బస్ డిపో తో పాటు పెబ్బేరు బస్టాండ్ ఆధునీకరణ పునరుద్ధరణ.పేవ్ మెంట్స్ సిసి ఆవరణల ఏర్పాటు ఆయన తెలిపారు.త్వరలోనే ఇందుకు సంబంధించిన పనులు ప్రారంభమవుతాయని ఆయన అన్నారు.

## తొర్రూరు పట్టణ నివాసి రాష్ట్రస్థాయి జెట్ ఇన్నోవేటివ్ టీచర్ అవార్డుకు ఎంపిక రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయునిగా షేక్ .చాంద్




తొలి సమయం తొర్రూరు సెప్టెంబర్ 29జఠాధార ఎడ్యుకేషనల్ టెక్నాలజీ వారు రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు అందించే జెట్ ఇన్నోవేటివ్ టీచర్స్ అవార్డు – 2025 కు తిరుమలగిరి మోడల్ స్కూల్ లో తెలుగు అధ్యాపకుడు షేక్. చాంద్ ఎంపిక కావడం జరిగింది. విద్యా విధానంలో నూతన పద్ధతులను అనుసరిస్తూ, సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొంటూ, జిల్లా మరియు రాష్ట్ర స్థాయి రిసోర్స్ పర్సన్ గా అందిస్తున్న సేవలకు గాను ఈ అవార్డుకు ఎంపిక చేయడం జరిగింది. తొర్రూరు పట్టణ నివాసి అయిన షేక్ చాంద్ కి 29సెప్టెంబర్ 2025 న హరిహర కళాభవన్ సికింద్రాబాద్ నందు జెట్ ఇన్నోవేటివ్ టీచర్ అవార్డు ఇచ్చి సత్కరించారు.ఈ సందర్భంగా తిరుమలగిరి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డా. పి. సంజీవ్ కుమార్ మరియు ఉపాధ్యాయ బృందం , కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు అభినందన తెలియజేశారు.

## గ్రూప్2 పోటీ పరీక్షలలో ప్రతిభ చాటిన విద్యార్థికి గౌరవ మాజీ మంత్రివర్యులు సన్మానం.



తొలి సమయం, వనపర్తి, సెప్టెంబర్ 29 వనపర్తి పట్టణంలోని 6వ వార్డుకు చెందిన సదుర్ల. బాలమణి రామస్వామి గార్ల కుమారుడు సదుర్ల.నవీన్ ఇటీవల జరిగిన గ్రూప్2 పరీక్షలో 627వ ర్యాంక్ సాధించి ఫైనాన్స్ డిపార్ట్మెంట్ లో %ఆూ.ా.ా%గా ఉద్యోగాన్ని సాధించడంతో గౌరవ మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వారి స్వగృహంలో నవీన్ ను ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమములో గట్టు యాదవ్ వాకిటి శ్రీధర్ నందిమల్ల అశోక్, కంచ.రవి,రవిప్రకాష్ రెడ్డి మోహన్, చిన్న, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



తొలి సమయం శ్రీరంగాపూర్ సెప్టెంబర్ 29శ్రీరంగాపురం మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీకి చెందిన " జమ్మన్నగారి రంగస్వామి " ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి గురించి తెలుసుకున్న అంబేద్కర్ కాలనీ ఉద్యోగులు ఉపాధి కార్మికులు ప్రజాప్రతినిధులు ప్రతి ఒక్కరు వారికి తోచిన విధంగా సహాయం చేయడం జరిగింది ఇట్టి మొత్తం 10,000 వేల రూపాయలు అంబేద్కర్ యువజన సంఘం సభ్యుల ఆధ్వర్యంలో వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది.

ఇట్టి కార్యక్రమంలో కాలనీ పెద్దలు కమిటీ సభ్యులు మరియు వారి కుటుంబ సభ్యులు ప్రతి ఒక్కరు పాల్గొనడం జరిగింది ఇట్లుడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం శ్రీరంగాపురం

# వనపర్తి ప్రజావాణిలో సమస్యలు ఫుల్.. కానీ పరిష్కారాలు నిల్.

తొలి సమయం, వనపర్తి, సెప్టెంబర్ 29వనపర్తి కలెక్టర్ గారు నెలకు లేదా రెండు నెలలకు అఖిల పక్షాలతో ప్రజా సంఘాలతో రివ్యూ పెట్టండి. అఖిలపక్ష ఐక్యవేదిక డిమాండ్ చేసారు. ఈరోజు ప్రజావాణిలో అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులతో కలిసి వినతి పత్రం ఇచ్చిన తరువాత లైక్ వీధికి అధ్యక్షులు డా" సతీష్ యాదవ్, బీ.ఎస్పీ నాయకులు గణపురం కృష్ణ, ప్రజా సంఘాల నాయకులు జి.టి శ్యామ్, కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద్ ముదిరాజ్ మాట్లాడుతూ, ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగే ప్రజావాణిలో సమస్యలతో ప్రజలు అధిక సంఖ్యలో వస్తున్నారని కానీ సమస్యలు తిరడం లేదని అవి బుట్ట దాఖలు ఆవుతున్నాయని, కనుక దానికి పరిష్కారం కోసం కలెక్టర్ గారిని నెలకు గాని, రెండు నెలల గాని రివ్యూ మీటింగ్ పెట్టి దానిలో సరైనవి తప్పు అయినవి తెలుపాలని, అలాగే పరిష్కారాలు చూపాలని, అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు పేర్కొన్నారు. అలాగే జిల్లా ఆస్పత్రిలో జరిగిన అవినీతి కి సంబంధించిన బాధ్యులను అందరినీ శిక్షించాలని,



కార్మికుల జీతాల పేరిట దోచిన సొమ్మును రికవరీ చేయాలని ఈ సందర్భంగా సతీష్ యాదవ్ డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సతీష్ యాదవ్ తో పాటు గణపురం కృష్ణ, దయానంద్ ముదిరాజ్, జిటి శ్యామ్, వెంకటేశ్వర్లు, గౌని కాడి యాదయ్య, గంధం భరత్, రామస్వామి, నాగరాజు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ అమర జ్యోతి యుగయుగాల పాటు ప్రజలను

### ..... డా నాగరాజు...

తొలి సమయం మహాబూబాబాద్ సెప్టెంబర్ 28:భరతమాత ముద్దుబిడ్డ షహీద్ భగత్ సింగ్ 118 వ జయంతిని మానుకోట రైల్వే స్టేషన్ ఆవరణ లో నేతాజీ సేవాసమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా సమితి వ్యవస్థాపకుడు డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ

భగత్ సింగ్ స్వాతంత్ర్యం కోసం దేశభక్తి భావనతో పోరాడి, బ్రిటిష్ పాలకులపై అగ్ని జ్వాలగా మారాడు, ఆయన త్యాగం, ధైర్యం ప్రతి భారతీయునికి స్ఫూర్తిదాయకం."ఇంక్విలాబ్ జిందాబాద్" అన్న నినాదం ద్వారా యువతలో జాతీయత భావాన్ని నింపిన మహానుభావుడు. తాను కేవలం 23 సంవత్సరాల వయస్సులోనే దేశం కోసం ప్రాణత్యాగం చేసి, చరిత్రలో చిరస్థాయిగా నిలిచారు.

ఈ జయంతి సందర్భంగా మనమంతా భగత్ సింగ్ చూపిన మార్గాన్ని అనుసరించి దేశ రక్షణ,



స్వదేశాభిమానం, వంటి విలువలకు కట్టుబడి ఉండాలని, భారత దేశం కోసం ప్రాణాలను అర్పించిన అమరవీరుడు భగత్ సింగ్ త్యాగం ఎప్పటికీ మర్చిపోలేనిది ప్రసంగించారు...

ఈ కార్యక్రమంలో నేతాజీ సేవా సమితి ప్రధాన కార్యదర్శి కుదురుపాక వివేక్, ఆర్గనైజింగ్ సెక్రటరీ బోనగిరి లక్ష్మీనారాయణ, ఆర్గనైజింగ్ కన్వీనర్ సామ శ్రీనివాస్, ప్రముఖ బిల్డర్ యూసుఫ్, వ్యాపారవేత్త శ్యామ్, ఏకశిలా ఫార్మా డిస్ట్రిబ్యూటర్ నగేష్ యాదవ్, గెల్లె నరసింహారావు తదితరులు పాల్గొన్నారు....

# సద్దుల బతుకమ్మ సంబరాలు





## పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

తొలి సమయం పాలకుర్తి సెప్టెంబర్ 29

పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి మహిళలతో కలిసి బతుకమ్మ ఆడి పాడి పండుగ వేడుకల్లో పాల్గొన్నారు. సాంప్రదాయ గీతాలు, పూల బతుకమ్మలతో మండల కేంద్రం పండుగ వాతావరణంలో కళకళలాడింది..

తరువాత ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి ప్రతీక అని అన్నారు. ఈ పండుగ మన సంప్రదాయాలు, సంస్కృతి, ఆచార వ్యవహారాల సౌందర్యాన్ని ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు. మహిళలు సాంప్రదాయ దుస్తుల్లో, పూలతో బతుకమ్మలను అలంకరించి, గీతాలు పాడుతూ జరుపుకోవడం సమాజంలో ఐక్యత, స్నేహభావం పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తుందని తెలిపారు..

ఈ కార్యక్రమంలో మహిళా సంఘాలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక మహిళలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు..

## అయ్యప్ప ఆలయం నుంచి సుభాష్ నగర్ లింక్ రోడ్డు నిర్మించాలి





### అసంపూర్తి గా ఉన్న డబుల్ బెడ్రూం ఇళ్లు ప్రభుత్వం సత్వరమే నిర్మించి పేదలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల కింద ఇవ్వాలి-సీపీఎం

తొలి సమయం, ఇల్లందుసెప్టెంబర్, 29.

స్థానిక పట్టణ 12 వ వార్డు పరిధిలో గల అయ్యప్ప ఆలయం నుండి సుభాష్ నగర్ కు 60మీటర్ల లింకు రోడ్డు నిర్మిస్తే సుభాష్ నగర్ 300 కుటుంబాలకు కూరగాయల మార్కెట్ కు రావడానికి కిలోమీటర్ దూరం తగ్గుతుందని సుభాష్ నగర్ కు చెందిన వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో సర్వే చేయడం తో వెలుగు చూసిన అంశాలు వెల్లడించారు. దాంతో పాటు ప్రక్కనే వున్న అసంపూర్తి డబుల్ బెడ్రూం ఇళ్ల పునాదులు, పిల్లర్లు దర్శనమిచ్చాయి. ఈ సందర్భంగా బస్తీ వాసులతో సిపిఎం ప్రతినిధి బృందం డబుల్ బెడ్రూం ఇళ్లు పరిశీలన చేయడం జరిగింది. అక్కడి ప్రజలు తాము కిరాయి ఇళ్లలో ఉంటున్నామని తమకు డబుల్ బెడ్రూం ఇళ్లు ప్రభుత్వం సత్వరమే నిర్మించి ఇవ్వాలని వారు తెలిపారు. ప్రభుత్వం తక్షణం డబుల్ బెడ్రూం ఇళ్లు నిర్మించి పేదలకు ఇందిరమ్మ ఇళ్ల కింద ఇవ్వాలని సిపిఎం పార్టీ జిల్లా నాయకులు అబ్దుల్ నబీ, పార్టీ మండల కార్యదర్శి ఆలేటి కిరణ్ కుమార్ లు డిమాండ్ చేశారు.ప్రభుత్వం స్పందించకుంటే పేద ప్రజలు ఆక్రమించుకుంటారని వారికి సిపిఎం పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో తాళ్లూరి కృష్ణ,మన్యం మోహన్ రావు, మాదారపు వెంకటేశ్వర్లు, తాళ్లూరి పద్మ సుభాష్ నగర్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.గత ప్రభుత్వ పాలనలో , పెద్ద మనుషులు అని చెప్పుకునేవారు కొందరు ఆక్రమించారు.

# తెలంగాణ గుండె చప్పుడు బతుకమ్మ





బతుకమ్మ తెలంగాణ సాంస్కృతిక వారసత్వానికి గుండె చప్పుడు లాంటిది! ఇది మహిళలు పువ్వులు, రంగులు, నృత్యాలు మరియు చాలా ఆనందంతో జరుపుకోవడానికి కలిసి వచ్చే ఈ సూపర్ వైబ్రెంట్ పండుగ! ఈ చిత్రం ఆ శక్తితో పూర్తిగా ప్రకంపనలు సృష్టిస్తుంది – ఆ ప్రకాశవంతమైన, అందమైన దుస్తులలో ఉన్న జనసమూహం, నారింజ మరియు గులాబీ రంగులతో కూడిన సంధ్యా ఆకాశం... ఇది పండుగ పూర్తి స్వింగ్‌లో ఉన్నట్లుగా ఉంది! తెలంగాణ సంస్కృతి ఈ చిత్రంలో

## మండల కేంద్రంలో ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు

### బతకమ్మ పాటలతో

### మహిళలు డీజే సంబరాలు

తొలి సమయం నర్సింహులపేట సెప్టెంబర్ 29 : మండల కేంద్రంలో చుట్టూ గ్రామాల లో సద్దుల బతుకమ్మ సంబరాలు ప్రశాంతంగా జరిగాయి. బతుకమ్మ సంబరాలు మహిళలు బతకమ్మ ఆటపాటలతో ఆనందోత్సవాల మధ్య గడిపారు. మండలంలోని పలు గ్రామాల్లో బతుకమ్మ వేడుకల సందర్భముగా ఉదయాన్నే మహిళలు తలంట స్నానాలు ఆచరించి బతకమ్మ ను రంగురంగుల పూలతో పేర్చారు. తీరక్క పూలతో బతకమ్మను అత్యంత పత్తి భావంతో సుందరంగా పెద్దదిగా పేర్చేందుకు మహిళలు పోటీపడ్డారు. బతుకమ్మ మధ్యన పసుపుతో చేసిన గౌరమ్మను పెట్టి పూజలు నిర్వహించారు. అనంతరము సతుల నైవేద్యం మూడు రకాల వంటకాలతో నివేదనలు గావించి సాయంత్రం వేళలో ముఖ్య కూడళ్ల లోను బతుకమ్మలను బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు



బతుకమ్మ ఉయ్యాలో, ఏమేమి పువ్వప్పునే గౌరమ్మ ఏమేమి కాయత్తునే గౌరమ్మ అంటూ పాటలు పాడారు. బతుకమ్మల చుట్టూ వలయాకారంగా తిరగుతూ,లయబద్ధంగా చప్పట్ల బతకమ్మ పాటలతో మధురంగా పాడుతూ ఆకట్టుకున్నారు. దూరప్రాంతాల నుండి వచ్చిన పాత మిత్రులు స్నేహితులతో పాత జ్ఞాపకాలు నెమరు వేసుకుంటూ గడిపారు. అనంతరము గంగమ్మ ఒడికి గౌరమ్మను సాగనంపారు చేసి పసుపు గౌరమ్మను ముత్తైదువలు రాసుకుని



తరించారు. తమ వెంట తెచ్చుకున్న ప్రసాదములను ఒకరికొకరు ఇస్తినమ్మ వాయనం పుచ్చుకుంటి నమ్మా వాయనము అంటూ ఇచ్చి పుచ్చుకున్నారు. బతకమ్మ ఉత్సవాల సందర్భంగా ఆయా గ్రామాల్లో గ్రామపంచాయతీల ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. బతుకమ్మ ప్రాంగణంలో మంచినీళ్లు సరఫరా చేశారు , అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు సిబ్బంది తగు జాగ్రత్త తీసుకున్నారు.

## దుర్గామాత అనుగ్రహంతో అన్ని ఆటంకాలు తొలగాలి

### ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి

### రైటర్ బస్తీ పెద్దమ్మ గుడి, పాల్వంచ పెద్దమ్మ తల్లి

### ఆలయాల్లో ప్రత్యేక పూజలు

తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం సెప్టెంబర్ 29: దుర్గామాత అనుగ్రహంతో ప్రజలందరి ఆటంకాలు తొలిగి మంచి జరగాలని ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు. భద్రాద్రి జిల్లా కొత్తగూడెం పట్టణంలోని రైటర్ బస్తీ శ్రీ శ్రీ శ్రీ పెద్దమ్మతల్లి, పాల్వంచ జగన్నాధపురం ఆలయాల్లో దుర్గామాతకు నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం తీసుకున్నారు ఎంపీ ఆర్ఆర్ఆర్. ఈ కార్యక్రమాల్లో మాజీ జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ల మురళి, తూము చౌదరి, పెద్ద బాబు, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్, పెద్దమ్మ తల్లి గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరావు, రైల్వే బోర్డు సభ్యులు శ్రీనివాస్ రెడ్డి ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ పీతాంబరం, డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి



గౌస్ పాషా, కాంగ్రెస్ నాయకులు బాలపాసి, బాలిశెట్టి సుందర్ రాజ్, పరమేష్ యాదవ్, జానీభాయ్, పూనెం శ్రీనివాస్, పెద్దమ్మ తల్లి పాలక మండలి సభ్యులు, యర్రంశెట్టి ముత్తయ్య, ఐవైసీ కొత్తగూడెం నియోజకవర్గ అధ్యక్షులు పాల సత్యనారాయణ రెడ్డి, రామ్మూర్తి, ప్రణయ్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి తనిఖీలు షురూ... అమల్లోకి ఎన్నికల కోడ్..

తొలి సమయం నర్సింహులపేట సెప్టెంబర్ 29 : తెలంగాణ పల్లెల్లో ఎన్నికల జాతర ప్రారంభమైంది. స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేశారు. రాష్ట్రంలోని 31 జిల్లాల్లోని 565 మండలాల్లో మొత్తం ఐదు దశల్లో ఈ ఎన్నికలు జరగనున్నాయి.

నామినేషన్ల ప్రక్రియ అక్టోబర్ 9న ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన రోజు నుంచే ప్రారంభమవుతుంది. మ్నొత్తం ఐదు దశల్లో ఎంపీటీసీ, జెడ్పీడీసీ, సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు జరగనున్నాయి. ఈ ప్రక్రియ నవంబర్ 11తో ముగుస్తుంది. ఇక రాష్ట్రవ్యాప్తంగా నేటి నుంచే ఎన్నికల కోడ్ తక్షణమే అమల్లోకి వచ్చింది. ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉండనుంది. ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో, ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై ఆంక్షలు ఉంటాయి.

ఎన్నికల సందర్భంగా అక్రమ నగదు రవాణా అరికట్టేందుకు అధికారులు కఠిన నిబంధనలు అమలు చేస్తారు. నేటి నుంచి ఎన్నికల కోడ్ ముగిసే వరకు ఒక సామాన్య వ్యక్తి రూ. 50 వేల వరకు మాత్రమే నగదు తీసుకెళ్లడానికి అనుమతి ఉంటుంది. ఎన్నికల కమిషన్ సూచించిన దానికంటే ఒక్క రూపాయి ఎక్కువ ఉన్నా, సరైన పత్రాలు లేకపోతే ఆ నగదును అధికారులు సీజ్ చేస్తారు.

ఎక్కువ మొత్తంలో నగదు దొరికితే.. ఎన్నికల అధికారులు ఐటీ (%ఖ%), జీఎస్టీ అధికారులకు సమాచారం అందించి ఆ డబ్బును కోర్టులో జమ చేస్తారు. తక్కువ మొత్తంలో దొరికిన డబ్బును రెవెన్యూ అధికారుల వద్ద జమ చేస్తారు. ప్రజాప్రతినిధులు, సాధారణ ప్రజలు ఎన్నికల నిబంధనలను పాటించాలని, అనవసర ఇబ్బందులు లేకుండా ఉండేందుకు నగదుకు




సంబంధించిన తగిన ధ్రువపత్రాలను వెంట ఉంచుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

సరైన పత్రాలు ఉంటేనే అనుమతి

అత్యవసర వైద్యం, కళాశాల ఫీజులు, వ్యాపారం, పెళ్లిళ్లు వంటి ముఖ్యమైన అవసరాలకు పెద్ద మొత్తంలో నగదు తీసుకెళ్లేవారు తప్పనిసరిగా సరైన ఆధారాలు వెంట ఉంచుకోవాలని అధికారులు స్పష్టం చేశారు. ఈ పత్రాలను చూపించగలిగితే.. జప్తు చేసిన డబ్బును తిరిగి ఇస్తారు.

అధికారులకు చూపించాల్సిన ఆధారాలు:

బ్యాంకు లావాదేవీల్లో నగదు డ్రా చేసిన అకౌంట్ పుస్తకం లేదా ఏటీఎం చీటి...

వ్యాపార లావాదేవీల్లో వస్తువులు లేదా ధాన్యం విక్రయించిన డబ్బు అయితే దానికి సంబంధించిన బిల్లులు...

ఆస్తి లావాదేవీల్లో భూమి విక్రయించిన సొమ్ము అయితే దానికి సంబంధించిన డాక్యుమెంట్లు...

వ్యాపారం లేదా సేవల ద్వారా వచ్చిన డబ్బు అయితే లావాదేవీల పూర్తి వివరాలు సమర్పించాలి.

## పెట్టుబడిదారీ వ్యవస్థ నిర్మూలనతోనే కుల నిర్మూలన సాధ్యం

### మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య




తొలి సమయం, ఇల్లందుసెప్టెంబర్, 29. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కొమరారం ప్రాంతీయ కమిటీ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే స్థాపించిన సత్యశోధక్ సమాధి 152 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కొమరారం గ్రామంలో చొప్పదండి రాములు అధ్యక్షతన జరిగిన సదస్సులో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య మాట్లాడుతూ వేల సంవత్సరాలుగా జ్ఞానాన్ని తమకు అనుకూలంగా మలుచుకొని అణిచివేతను అధికారాన్ని సమర్థించుకుంటూ ఆధిపత్యాన్ని కొనసాగిస్తున్న మనువాద హిందుత్వ భావజాలానికి వ్యతిరేకంగా పోరాడి కుల దోపిడి వ్యవస్థ నిర్మూలనకు సత్యశోధకు సమాజ్ ను ఏర్పాటుచేసిన జ్యోతిరావు పూలే స్ఫూర్తితో ఉద్యమించాలని అన్నారు. దేశంలో కుల అనిచివేత అంటరానితనం మహిళల అసమానత్వం వర్గ దొంతరులు జాతి వివక్షత మధ్య విడదీయరా అని అంతా సంబంధాలను జ్యోతిరావు పూలే గుర్తించి అణగారిన వర్గాలకు విద్య సమాన హక్కులు శ్రీ పురుష సమానత్వం రైతులు వ్యవసాయ కార్మికులు అంటరానితనం విధవల హక్కులకై పోరాటం జరిపి సామాజిక విప్లవానికి నాంది పలుకుతూ సిద్ధాంతికరించారని అన్నారు.అన్నగారిన వర్గాల తరఫున నిలబడి మట్టి మనుషుల మేధావిగా సామాజిక విప్లవకారుడుగా పూలే ఆలోచనలను విస్తృతపరచి సామాజిక చైతన్యాన్ని రగిలించేందుకు అనేక పుస్తకాలని˘చించి సమాజానికి పరిచయం చేశారని అన్నారు. నేడు భారతదేశంలో బిజెపి అధికారంలోకి వచ్చి పుక్కిడి పురాణాలనే జ్ఞానంగా అభివర్ణిస్తూ పూలే అంబేద్కర్ సామాజిక ఆలోచనలపై దాడులకు కోరుకుంటున్నాను అందులో భాగంగానే కులం మతం పేరుతో ఓట్లు దండుకుంటూ ప్రజల మధ్య అనైక్యతను సృష్టించి అధికారంలోకి వచ్చి ఆర్థిక రాజకీయాలపై పెత్తనాన్ని కొనసాగిస్తూ ప్రజాస్వామిక వాదులపై రచయితలపై దాడులు చేస్తూ అహంకారంతో పరిపాలన కొనసాగిస్తుందని దుయ్యబట్టారు.

ఈ సదస్సులో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు బుర్ర వెంకన్న రేసు బోసు అజ్మీర బిచ్చు, పి డి యస్ యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ ,పిఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షులు ఎదలపల్లి సావిత్రి,డివిజన్ నాయకులు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కొమరారం ప్రాంతీయ కమిటీ నాయకులు కాంపాటి జగ్గులు, కాంపాటి యలందర్,కాంపాటి ప్రసాద్,కాంపాటి మహేష్ ఎలుగు శాంతారావు,బాదావత్ రమేష్,కాంపాటి సందీప్ కాంపాటి వెంకన్న,బానోతు బాలకృష్ణ ధారావత్ అజ్మీర రాంజీ భూక్య పాష దేవా మాస్ లైన్ గ్రామ కార్యదర్శి వాంకుడోత్ శంకర్ ఇంకా తదితరులు పాల్గొన్నారు.

## తోటి స్నేహితునికి ఆర్థిక సహాయం



తొలి సమయం, ఇల్లందుసెప్టెంబర్, 29.ఇల్లందు పట్టణం స్థానిక కొత్త బస్టాండ్ చెందిన సాగర్ తల్లిదండ్రులను కోల్పోయిన అనాథ. పట్టణంలోని హోటల్ లో పని చేసుకుంటూ జీవనం సాగించుకుంటున్నాడు. కొద్దిరోజుల క్రితం విజయవాడ హోటల్లో పని నిమిత్తము రైలు ప్రయాణం చేస్తుండగా అనుకోకుండా రైలు కింద పడిపోగా తన ఒక కాలును కోల్పోయాడు. సాగర్ కు జరిగిన ప్రమాదం గురించి పట్టణంలో స్థానిక జేబీఎస్ పాఠశాలలో పదవ తరగతి విద్యాభ్యాసం చేసిన తన చిన్ననాటి స్నేహితులకు తెలిసిన వెంటనే మిత్రులందరికీ కలిసి తమవంతుగా రూ.10వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో సాగర్ స్నేహితులు కడారి వెంకటేష్, వేణు, రాజేష్ , ఉపేందర్, యాసియా, కిషోర్, గడ్డం దిలీప్, మధు, రవీందర్ ఆర్థిక సాయం అందించడంలో తోడ్పడ్డారు.... ఈ కార్యక్రమంలో కడారి వెంకటేష్, ఉపేందర్, యాహియా, గడ్డం శ్రీకాంత్, చిటికెల క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### ఎంపీడీవో కి వినతి పత్రం

### టి పి టి ఎఫ్ ఇల్లందు మండల శాఖ.



ొలి సమయం, ఇల్లందుసెప్టెంబర్, 29.టి పి టి ఎఫ్ సి ఆర్ క్లబ్ ఇల్లందు నందు ఎంపీటీసీ, జెడ్పిటిసిలకు, ఓటింగ్ వేసే విధానములో ప్రసైడింగ్ ఆఫీసర్లకు శిక్షణ జరిగింది. ఈ శిక్షణనందు అనారోగ్యంతో ఉన్నవారు. అంగవైకల్యం కలిగిన వారు,రిటైర్మెంట్ దగ్గర ఉన్న వారికి విధుల నుండి మినహాయింపు ఇవ్వాలని సీనియర్ ఉపాధ్యాయులకు ఓపిఓగా జూనియర్ ఉపాధ్యాయులకు పిఓగా నియమించడం సరైంది కాదని టి పి టి ఎఫ్ ఇల్లందు మండల శాఖ భావించి ఎంపీడీవో కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. వినతి పత్రం ఇచ్చిన వారు టిపిటిఎఫ్ ఇల్లందు మండల అధ్యక్షులు బి వెంకట్రా%శీ%,ప్రధాన కార్యదర్శి పి సర్వేశ్వరరావు , ఉపాధ్యక్షులు బి రాములు , జిల్లా కౌన్సిలర్ డి ఈశ్వర్, ఆడిట్ కమిటీ ఈ లాలు , ఈ శంకర్ ,గోగిల సమ్మయ్య , జిల్లా కౌన్సిలర్బి శివ పాల్గొన్నారు.

# తొలి సమయం ఎఫెక్ట్

# బతుకమ్మ ఘాటులో మరమ్మతు పనులు ప్రారంభం





### ప్రజల సమస్యల పరిష్కారానికి ముందడుగు వేసిన అధికారులు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 29(తొలి సమయం ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సుజాతనగర్ మండలం కేంద్రంలోని బతుకమ్మ ఘాటు వద్ద సౌకర్యాల లేమితో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తొలి సమయంలో ప్రచురితమైన కథనానికి అధికారులు వెంటనే స్పందించారు. సమస్యను సీరియస్‌గా పరిగణించి ఘాటులో మరమ్మతు పనులు ప్రారంభించారు.బతుకమ్మ వేడుకలకు పెద్ద ఎత్తున మహిళలు, కుటుంబాలు తరలివచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. ప్రస్తుతం ఘాటులో పూడిక తొలగింపు, రోడ్ల మరమ్మతులు, లైటింగ్ ఏర్పాటు, నీటి పారుదల వ్యవస్థ బలోపేతం వంటి పనులు జరుగుతున్నాయి. ప్రజలు సురక్షితంగా పండుగ జరుపుకోవడానికి అవసరమైన మౌలిక వసతులు కల్పించే దిశగా చర్యలు చేపట్టారు.స్థానికులు మాట్లాడుతూ %-% సమస్యపై స్పందించి తక్షణ చర్యలు తీసుకున్న అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. “తొలి సమయంలో సమస్య ప్రస్తావించడంతోనే అధికారులు దృష్టి సారించి పనులు ప్రారంభించారు. పండుగకు ముందు ఏర్పాట్లు పూర్తి కావడం మాకు ఆనందంగా ఉంది” అని



తొలి సమయం దిన పత్రిక

ePaper.tholisamayam.in
Tholisamayam.in

29 Sep 2025 - Page 3

సుజాతనగర్ బతుకమ్మ ఘాటు వద్ద సౌకర్యాల లోపం - ప్రజలకు ఇబ్బందులు

తొలిసమయంభద్రాద్రి కొత్తగూడెం/సుజాత నగర్ సెప్టెంబర్ 28భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండల కేంద్రంలోని బతుకమ్మ ఘాటు వద్ద ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు రాష్ట్ర ప్రభుత్వం తరపున బతుకమ్మ పండుగను ఘనంగా జరపాలని పిలుపునిచ్చినప్పటికీ స్థానిక స్థాయిలో ఘాట్ల వద్ద అవసరమైన సౌకర్యాలు లేకపోవడంతో మహిళలు, వృద్దులు చిన్న పిల్లలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు శుద్ధి చేసిన తాగునీరు లైటింగ్ సదుపాయం తాత్కాలిక టాయిలెట్లు భద్రతా చర్యలు లేకపోవడం వల్ల పండుగ వాతావరణం కన్నా ఇబ్బందులు ఎక్కువగా కనిపిస్తున్నాయి సాయంత్రం వేళల్లో వెలుతురు లేకపోవడం వల్ల మహిళలు అసౌకర్యానికి గురవుతున్నారుప్రజలు స్థానిక అధికారులను పలుమార్లు కోరినా ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు పండుగను అధికారికంగా జరపాలని మాత్రమే చెబుతున్నారు కానీ సౌకర్యాలు కల్పించడంలో విఫలమవుతున్నారు అని స్థానికులు వ్యాఖ్యానిస్తున్నారుబతుకమ్మ ఘాటు వద్ద తక్షణమే తాగునీరు లైటింగ్ టాయిలెట్లు శుభ్రత వంటి కనీస సౌకర్యాలను కల్పించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు

చెప్పారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ %-% బతుకమ్మ వేడుకలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జరగడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తామని, ప్రజలు భయపడకుండా ఘాటుకు వచ్చి పండుగలో పాల్గొనాలని సూచించారు.

# తెలంగాణ బతుకమ్మ తల్లి బిడ్డల విగ్రహా ఆవిష్కరణ చేసిన మహబూబాబాద్ మాజీ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్

### బంగారు కత్వ సమీపంలో విగ్రహ వితరణ చేసిన చీన్యా తండా మాజీ సర్పంచ్ జాటోత్ అరుణ హరిచంద్.

### లి అన్నదాన వితరణ చేసిన నారబోయిన రమేష్ భాగ్యలక్ష్మి.



తొలి సమయం:ఇనుగుర్తి,సెప్టెంబర్ 29:ఇనుగుర్తి మండల కేంద్రంలో బంగారు కత్వ సమీపంలో మాల కులానికి ఏర్పాటు చేసిన తెలంగాణ బతుకమ్మ తల్లి బిడ్డల విగ్రహన్ని మహబూబాబాద్ మాజీ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్ ఆవిష్కరణ చేయడం జరిగింది. మాల కులం సంఘము బతుకమ్మ విగ్రహం కావాలి అని అడగగానే విగ్రహన్ని ఇప్పిస్తా అని చెప్పిన చీన్యా తండా మాజీ సర్పంచ్ జాటోత్ అరుణ హరిచందు గారికి మాల కుల సంఘము ప్రత్యేక అభినందనలు తెలియచేసారు. ఆడపడుచులతో శంకర్ నాయక్ కోలాటం ఆడి మహిళాలను ఉత్సహ పరిచారు. విగ్రహ వితరణ చేసిన అరుణ హరిచందు ను శంకర్ నాయక్ మరియు మాల కులస్థులు శాలువాతో సన్మానం చేసి విగ్రహ ధాత కుటుంబ సభ్యులకు దుస్తులు,మెమోటో అందచేసినారు.మాల కులస్తులకు సాయంత్రం సమయంలో భోజనం సిద్ధం చేసిన నారబోయిన రమేష్ భాగ్యలక్ష్మి దంపతులకు మహిళామణులు ప్రత్యేక అభినందనలు తెలియచేసారు. ఈ కార్యక్రమన్ని విజయవంతం చేసిన మాలకుల పెద్ద మనుషులకు, మాల కులబంధువులకు అరుణహరిచంద్ ప్రత్యేక అభినందనలు తెలిపారు.

మాజీ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్. ఆడబిడ్డల ఆత్మగౌరవానికి, ప్రతీక అయిన బతుకమ్మ సంబరాలు మండల వ్యాప్తంగా ఘనంగా సద్దుల బతుకమ్మ ముగిశాయి, ఆఖరిరోజైనా సద్దుల బతుకమ్మ వేడుకను పురస్కరించుకొని మండలంలోని ప్రతి గ్రామంలో ఆడపడుచులు పేద, గొప్ప తేడా లేకుండా ప్రతి ఆడబిడ్డ కొత్త దుస్తులు ధరించుకొని, రకరకాల పూలతో అలంకరించిన బతుకమ్మను తీసుకుని ప్రతి చెరువు గట్టున బతుకమ్మ ఘాటులవద్ద బతుకమ్మ విగ్రహాల వద్ద బతుకమ్మలతో తీరొక పాటలు పాడుతూ, చప్పట్లతో, గౌరీదేవిని పూజిస్తూ ఆటపాటలతో ఉల్లాసంగా బతుకమ్మ పాటలు పాడుతూ తెలంగాణ సాంస్కృతి, సంప్రదాయాలకు, అసలైన వారసులం మేమే అని మహిళలు తమ భక్తిని చాటుకున్నారు అని,నియోజకవర్గ ప్రజలకు ముందస్తుగా విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు

# నగరవాసులకు గుడ్‌న్యూస్.. రూ.5కే భోజనం.. హైదరాబాద్‌లో ఇందిరమ్మ క్యాంటీన్లు ప్రారంభం



గరీబి హటావో అనే నినాదంతో పేదరిక నిర్మూలనకు కృషి చేసిన ఇందిరమ్మ స్ఫూర్తితో ఆకలి బాధలు లేని హైదరాబాద్ లక్ష్యంగా ఇందిరమ్మ క్యాంటీన్ లు ఏర్పాటు చేసామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మోతినగర్, ఖైరతాబాద్ మింట్ క్యాంపస్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఇందిరమ్మ క్యాంటీన్ లను మేయర్ గద్వాల్ విజయలక్ష్మితో పాటు మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు.%హైదరాబాద్ నగరవాసులకు తెలంగాణ ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది నగరం కొత్తగా మరికొన్ని ఇందిరమ్మ క్యాంటీన్‌లను అందుబాటులోకి తీసుకొచ్చింది. మోతినగర్, ఖైరతాబాద్ మింట్ క్యాంపస్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఇందిరమ్మ క్యాంటీన్ లను మేయర్ గద్వాల్ విజయలక్ష్మితో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యే దానం నాగేందర్ , జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్, జోనల్ కమిషనర్ లు బోర్కడే హేమంత్ సహదేవ్ రావు , అనురాగ్ జయంతి, అదనపు కమిషనర్ లు రఘు ప్రసాద్, పంకజ, స్థానిక కార్పొరేటర్లు పాల్గొన్నారు.

ఈ క్యాంటీన్ లలో లబ్ధిదారులకు సబ్సిడీతో రూ.5కే అల్పాహారం, రూ.5, భోజనం అందించబడుతుంది. జీహెచ్ఎంసీ ఒక్కో అల్పాహారం పై రూ.14, భోజనంపై రూ.24.83 ఖర్చు చేయనుంది. దీంతో ప్రతి లబ్ధిదారునికి నెలకు సగటున సుమారు రూ.3 వేల వరకు ఆర్థిక ప్రయోజనం కలగనుంది. వీటి నిర్వాహణ బాధ్యతను హరే కృష్ణ హరే రామ పౌండేషన్ వీటి చూస్తుంది. ఇందిరమ్మ క్యాంటీన్ ల ద్వారా ఉదయం అందించే అల్పాహారం, మధ్యాహ్న భోజనంతో హైదరాబాద్ లో పేదలు, అడ్డా కూలీలు, ఆటో డ్రైవర్లు, చిరు వ్యాపారులు, అల్పదాయ వర్గాల వారు, నిరుద్యోగులకు ప్రయోజనం కలగనుంది.

ఈ నూతన ఇందిరమ్మ క్యాంటీన్ ప్రారంభోత్సవం సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్, మేయర్ విజయలక్ష్మి, ఎంపీ, ఎమ్మెల్యే, జీహెచ్ఎంసీ అధికారులు లబ్ధిదారులకు స్వయంగా అల్పాహారం వడ్డించారు. అనంతరం పారిశుధ్య కార్మికులు, లబ్ధిదారులతో కలిసి భోజనం చేశారు. వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. గరీబి హటావో అనే నినాదంతో పేదరిక నిర్మూలనకు ఇందిరమ్మ కృషి చేశారన్నారు. ప్రజల ఆశీస్సుల వల్ల ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పేదల అభివృద్ధి, సంక్షేమం కోసం అనేక పథకాలను రూపొందించి అమలు చేస్తున్నామని చెప్పారు. ఒక్క హైదరాబాద్ నగరంలోని 60 వేలకు పైగా రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందించామన్నారు. ఇందిరమ్మ స్ఫూర్తిగా ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఇందిరమ్మ క్యాంటీన్ లను కూడా ప్రారంభించామని తెలిపారు. ఇప్పటి నుంచి ఇందిరమ్మ క్యాంటీన్ లలో రూ.5కే అల్పాహారం కూడా అందిస్తామన్నారు.

తర్వాత మేయర్ గద్వాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ.. పేదలకు, అల్పాదాయ వర్గాలకు ఇందిరమ్మ క్యాంటీన్ లు ఎంతో ప్రయోజనకరమన్నారు. గ్రేటర్ హైదరాబాద్ లో త్వరలో 150 ఇందిరమ్మ క్యాంటీన్ లు ప్రారంభించబోతున్నామని తెలిపారు. మహిళలను ప్రోత్సహిస్తూ స్వయం సహాయక సంఘాలకు (%ూ౧+%) క్యాంటీన్ లు కేటాయిస్తామని చెప్పారు. అనతరం ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. మింట్ క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ క్యాంటీన్ అందరికీ చేరువగా ఉందన్నారు. పేదలు, అల్పదాయ వర్గాలకు ప్రయోజనకారిగా ఉందన్నారు. అలాగే ఇందిరమ్మ క్యాంటీన్ ల నిర్వహణ బాధ్యతలను స్వయం సహాయక సంఘాలకు అప్పగించాలని ఎమ్మెల్యే దానం నాగేందర్ కోరారు.

### పర్యా వరణ పరిరక్షణకు

### పరిసరాల పరిశుభ్ర త ఆవశ్యకత గూర్చి పోస్టర్ విడుదల




తొలి సమయం, ఇల్లందుసెప్టెంబర్, 29.పర్యావరణ పరిరక్షణకు పరిసరాల పరిశుభ్రత ఎంతగానో అత్యవసరమని స్వచ్ఛభారత్ బ్రాండ్ అంబాసిడర్ గాయత్రీ పరివార్ యుగ్ నిర్మాణ్ మిషన్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ సతీష్ ఖండేల్వాల్ అన్నారు ఇల్లందు పట్టణంలోని ఫ్రెండ్స్ ఆఫ్ ట్రైబల్ సొసైటీ ఏకల అభియాన్ పాఠశాలల జిల్లా కార్యాలయంలో బ్లాక్ బోర్డ్స్ వితరణ కార్యక్రమములో ముఖ్యఅతిథిగా డాక్టర్ సతీష్ ఖండేల్వాల్ పాల్గొని స్వచ్ఛతా హీ సేవా పోస్టర్లను ఇల్లందు టేకులపల్లి గుండాల 18 గ్రామా పంచాయితీలో గల ఏకల్ అభియాన్ పాఠశాలల ఆచార్యులకు అందజేసి విద్యార్థులచే ప్రజలచే గ్రామపంచాయతీ అధికారులతో కలిసి స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం నిర్వహించాలని ప్రతిజ్ఞ చేయించి వివరించారు ఈ కార్యక్రమములో కార్యాలయ ప్రముఖ్ దేవ్ సింగ్ పూర్తి సమయ కార్యకర్తలు శిక్ష ప్రశిక్షణా ప్రముఖ్ రాజేశ్వరి సంచ్ కార్యకర్తలు ప్రమీల సుశీల రామయ్య ఆంచల్ సమితి సభ్యులు అప్పలరాజు వాసుదేవరావు

### దంతాలపల్లి మండలంలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు



తొలి సమయం దంతాలపల్లి సెప్టెంబర్ 29: తెలంగాణ అస్తిత్వానికి, ఆడబిడ్డల ఆత్మగౌరవానికి, ప్రతీక అయిన బతుకమ్మ సంబరాలు దంతాలపల్లి మండల వ్యాప్తంగా ఘనంగా సద్దుల బతుకమ్మ ముగిశాయి, ఆఖరిరోజైనా సద్దుల బతుకమ్మ వేడుకను పురస్కరించుకొని మండలంలోని ప్రతి గ్రామంలో ఆడపడుచులు పేద, గొప్ప తేడా లేకుండా ప్రతి ఆడబిడ్డ కొత్త దుస్తులు ధరించుకొని, రకరకాల పూలతో అలంకరించిన బతుకమ్మను తీసుకుని ప్రతి చెరువు గట్టున బతుకమ్మ ఘాటులవద్ద బతుకమ్మ విగ్రహాల వద్ద బతుకమ్మలతో తీరొక పాటలు పాడుతూ, చప్పట్లతో, గౌరీదేవిని పూజిస్తూ ఆటపాటలతో ఉల్లాసంగా బతుకమ్మ పాటలు పాడుతూ తెలంగాణ సాంస్కృతి, సంప్రదాయాలకు, అసలైన వారసులం మేమే అని మహిళలు తమ భక్తిని చాటుకున్నారుపాల్గొన్నారు.

### తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ

### ఎమ్మెల్యే సతీమణి జాటోత్ ప్రమీల





తొలి సమయం దంతాలపల్లి సెప్టెంబర్ 29: దంతాలపల్లి మండల కేంద్రంలో సద్దుల బతుకమ్మ వేడుకలు భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహించినారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ సతీమణి డాక్టర్ ప్రమీల ప్రత్యేక అతిథిగా హాజరై, స్థానిక ఆడపడుచులతో కలిసి సద్దుల బతుకమ్మను అందంగా పేర్చారు. డాక్టర్ ప్రమీల మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ మన సమాజంలో ఐక్యత, ఆనందాన్ని పెంపొందించే పండుగ అని పేర్కొన్నారు. ప్రతి ఇంటా పూల సువాసనలతో ఈ పండుగను ఆనందంగా జరుపుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ వేడుకలో స్థానిక మహిళలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని, బతుకమ్మ పాటలతో కార్యక్రమాన్ని మరింత ఉత్సాహభరితంగా మార్చారు.

# ఎన్నో కలలతో చదివిస్తే చంపేశారు కదరా.. వేధింపులతో పాపం యువ డాక్టర్..

ఎంబీబీఎస్ పూర్తి చేశాడు.. ఎండీ కోర్సు పూర్తి చేసి.. సామాన్యులకు వైద్యం అందించాలనుకున్నాడు.. ఇంతలోనే హెచ్ఓడీ, సిబ్బంది వేధింపులకు యువ డాక్టర్ బలయ్యాడు.. మహారాష్ట్ర షిర్డీలో ఖమ్మం జిల్లాకు చెందిన డాక్టర్ ఆత్మహత్య చేసుకున్నాడు. బోనకల్ మండలం రాయన్నపేట గ్రామానికి చెందిన మరీదు వినోద్ (30) ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.

ఎన్నో కలలతో చదివిస్తే చంపేశారు కదరా.. వేధింపులతో పాపం యువ డాక్టర్..

ఎంబీబీఎస్ పూర్తి చేశాడు.. ఎండీ కోర్సు పూర్తి చేసి.. సామాన్యులకు వైద్యం అందించాలనుకున్నాడు.. ఇంతలోనే హెచ్ఓడీ, సిబ్బంది వేధింపులకు యువ డాక్టర్ బలయ్యాడు.. మహారాష్ట్ర షిర్డీలో ఖమ్మం జిల్లాకు చెందిన డాక్టర్ ఆత్మహత్య చేసుకున్నాడు. బోనకల్ మండలం రాయన్నపేట గ్రామానికి చెందిన మరీదు వినోద్ (30) ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.

ఖమ్మం జిల్లా బోనకల్ మండలం రాయన్నపేట గ్రామానికి చెందిన మరీదు కిషోర్, కోటేశ్వరి దంపతులకు వినోద్ ఏకైక కుమారుడు.. వినోద్ ను ఉన్నతంగా చదివివించారు.. వినోద్ డాక్టర్ కావాలని కలలు కన్నాడు. రష్యాలో ఎంబీబీఎస్ పూర్తి చేశాడు.. ఆ తర్వాత షిరిడీలోని ఓ ప్రైవేట్ కాలేజీలో ప్రస్తుతం పీడియాట్రిక్ లో వినోద్ ఎండీ కోర్సు చదువుతున్నాడు.

# వీణాధరి నిర్ణయం



పట్టువదలని విక్రమార్కుడు చెట్టు వద్దకు తిరిగి వెళ్లి, చెట్టుపైనుంచి శవాన్ని దించి భుజాన వేసుకుని, ఎప్పటిలాగే మౌనంగా శ్మశానం కేసి నడవ సాగాడు. అప్పుడు శవంలోని బేతాళుడు, "రాజా, చేపట్టిన కార్యం సాధించి తీరాలన్న పట్టుదలతో, అర్ధరాత్రి వేల ఈ స్మశానంలో నువ్వు పడుతున్న శ్రమ చూస్తుంటే, నాకు నిన్ను గురించి ఒక శంక కలుగుతున్నది. అదేమంటే %--% అసలు నువ్వు సాధించదలచిన కార్యం ఏమిటి? అది నీ శక్తి సామర్థ్యాలకు, ప్రతిభకు, కీర్తి ప్రతిష్ఠలు తెచ్చేదా? లేక నలుగురిలో నిన్ను అవమానమూ, అపహాస్యాలపాలు చేసేదా? ఎందుకంటే, ఎవరూ తమ స్థాయికి మించిన పనులకు పూసుకోరాదని అనుభవజ్ఞులు చెబుతుంటారు. వారి మాటల్లోని వాస్తవాన్ని నిరూపించేందుకు ఉదాహరణగా, వీనాధరి అనే ఒక యువతి కథ చెబుతాను, శ్రమ తెలియకుండా, విను," అంటూ ఇలా చెప్పా సాగాడు. చంద్రశిలా రాజ్యలో రాజయ్యా అనే పేదరైతు ఉండేవాడు. అతడి భార్య కామాక్షి. వాళ్లకు చాలా కాలం గడిచేక, ఒక ఆడపిల్ల పుట్టింది. ఆ శిశువును చూసి అందరూ అద్భుతం చెందారు. ఆ శిశువు కనుముక్కు తీరుతోపాటు శరీరం మేలిని బంగారంతో తులతూగేలా వుంది. అటువంటి అందాలరాశి తన కుమార్తె అయినందుకు రాజయ్య సంతోషించి, ఆమెకు వీణాధరి అని పేరు పెట్టుకున్నాడు. అలా నెలలు, సంవత్సరాలూ గడిచి పోతూ, వీణాధరి పెరిగి పెద్దదవుతున్న కొద్దీ, ఆమె సౌందర్యం మరింత వికసించ సాగింది. అమ్మలక్కలు ఆమెతో, "నీ



అద్భుత సౌందర్యం చూసి, ఏ రాజకుమారుదో నిన్ను వివాహమాడుతాడు!" అని హాస్యమాడుతూ వుండేవారు. ఈ విధంగా వీణాధరి మనస్సులో తన వంటి అందగత్తెకు సరిజోడు ఏ రాజకుమారుదో తప్ప సామాన్యుడు కాదనే అభిప్రాయం బలంగా ముద్రపడిపోయింది. రాజయ్య మిత్రుడు చంద్రయ్యకు సివుడనే కొడుకున్నాడు. వీణాధరి పుట్టినప్పటినించి చద్రయ్య, రాజయ్యతో, "నీ కూతుర్ని నా కోడలుగా చేసుకుంటాను!" అంటూ ఉండేవాడు. వీణాధరి, శివుడు యుక్తివయస్కులయ్యారు. ఒకనాడు, వీనాధరితో, "వీణా! నా మనసులోని మాట చెబుతున్నాను. నువ్వంటే నాకు ప్రాణం. నువ్వు ఒప్పుకుంటే మన పళ్లి జరిగేలా చేస్తాను," అన్నాడు. అందుకు వెంటనే వీణాధరి, " నిన్ను పెల్లాడాలన్న కోరిక నాకేమాత్రం లేదు." అన్నది. ఆ మాటకు శివుడు నొచ్చుకుని, "ఇందులో బలవంతం ఏమి లేదు. నేను మాత్రం నిన్ను తప్ప ఎవ్వరిని పెళ్ళాడను." అన్నాడు. ఆ జవాబుకు వీణాధరి మౌనంగా ఊరుకున్నది. తనవంటి సామాన్యురాలు రాకుమారుడిని వివాహమాడి రాణివాసం చేయడానికి అసాధారణమైన సౌందర్యమే కాక, మంచి వేషభాషలు, నడవడిక కూడా అవసరం అని, ఆమె ఆలోచించింది. ఇందుకుగాను, కొంత కాలం మహారాణికి పరిచారికగా వుంది, అనుభవం గడించడం అవసరం అనుకుంది. వీణాధరి స్నేహితురాలిన పద్మదీపిక అనే యువతి, మహారాణి చంద్రావతి వద్ద పరిచారికగా పనిచేస్తున్నది. ఆమె ద్వారా, వీణాధరి మాహారాణి వద్ద పరిచారికగా ఆశ్రయం సంపాదించింది. ఒక సారి మహారాణి వద్దకు ఒక చిత్రకారుడు వచ్చి, "మహారాణి! నేనొక చిర్తపటం తయారుచేసి, తమకు కానుకగా తెచ్చాను" అన్నాడు. వీణాధరి ఆ చిత్రపటాన్ని అందుకుని, మహారాణికి ఇచ్చింది. ఆ చిత్రపటంలో అస్తమిస్తున్న సూర్యుడు అద్భుతంగా చిత్రిన్చాబడ్డాడు. ఆ చిత్రంలోని రంగులు మేలవిమ్పుకు ముగ్దురాలైన చంద్రావతి, చిత్రకారుడికి వేయి వరహాలు బహుమతిగా ఇచ్చింది. తర్వాత ఆమె వీనాధరిని దగ్గరికి పిలిచి, "ఎలా వుంది చిత్రపటం?" అని అడిగింది. అందుకు వీణాధరి, "రోజు చూసే సూర్యుడే గదా! అందులో విసేశామేమున్నది. ఏమైనా, దీనికి వేయి వరహాల బహుమతి చాలా ఎక్కువనుకుంటాను." అని జవాబిచ్చింది. ఆ మాటకు మహారాణి నవ్వి, "వీణా, భగవంతుడు నీకు అందమైన రూపం ఇచ్చాదేగాని, కళాహృదయం ఇవ్వలేదు. సరే ఇచ్చే బహుమానం మా స్థాయికి తగినట్లున్డాలన్న సంగతి నువ్వేరగావా?" అన్నది. ఒక రోజు మహారాణి, మహారాజూ తమ మందిరంలో కూర్చుని వుండగా, వీణాధరి వింజామర వీస్తున్నది. అప్పుడు ఒక గూఢచారి అక్కడికి వచ్చి, "మహారాజా! వైదేహిరాజు మన రాజ్యంపై దాడి చేయడానికి సైన్యాన్ని సమాయుత్త పరిచాడు. ఆది ఏ క్షణాన అయినా జరగవచ్చు" అని చెప్పి వెళ్ళిపోయాడు. యుద్ధవార్త వినగానే వీణాధరి భయంతో పంపిస్తూ, వింజామార వీచడం మరిచిపోయింది. మహారాణి మాత్రం నిశ్చలంగా ఏదో ఆలోచిస్తూ ఉండిపోయింది. మహారాజు, ఆమెతో, "శక్తిసింహుడు దాడి చేయవచ్చు గాని, అది అకస్మాత్తుగా మాత్రం కాదు. అతడు దాటవలసిన స్వర్ణముఖి నడీ తీరాన మన సైన్యం తగు జాగ్రత్తలోనే వుంది!" అని వీణాధరి కేసి తల తిప్పి చూసి, "అంతః పురంలోని వాళ్ళే యుద్ధవార్త విని ఇంతగా భయపడిపోతే, ఇక సామాన్యులు మాటేమిటి? ధైర్యంగా వుండడం నేర్చుకో." అన్నాడు. ఒక నాడు రాణి చంద్రావతి వనవిహారానికి బయలుదేరింది. ఆమెతో పాటు పరిచారికలందరూ బయలుదేరారు. అయితే, వీణాధరి మాత్రం శిరోవేదన నెపం పెట్టి తప్పించుకున్నది. అందుకు కారణం మహారాణి లేనప్పుడు, ఆమె నగలు అలంకరించుకుని, అద్దంలో చూసుకోవాలన్న కోరిక, వీనాదరికి చాలా కాలంగా వున్నది. మహారాణి వనవిహారానికి వెళ్ళగానే వీణాధరి, ఆమె పట్టువస్త్రాలు, నగలు ధరించి, అద్దం ముంది నిలబడింది. అంతలో ఒక యువకుడు, అక్కడికి వచ్చాడు. అతడు వీణాధరి సౌందర్యానికి అబ్బురపాటు చెంది, "సుందరీ! ఎవరు నువ్వు?" అని ప్రశ్నించాడు. సాధారణమైన దుస్తులు ధరించివున్న, ఆ యువకుణ్ణి చూసి వీణాధరి, అతణ్ణి ఆటపట్టిన్చాలనుకుని, "నేను శక్తిపురి రాజ్య యువరాణిని. ఈ రాజ్యం మహారాణి ఆహ్వానం పంపగా విందుకు వచ్చాను" అన్నది హుందాగా. అందుకు యువకుడు, "నేను రాజ్యం యువరాజు విజయదీపుడిని. విద్యాభ్యాసం ముగించుకుని, ఇప్పుడే గురుకులం నుంచి వస్తున్నాను. నీ సౌందర్యం నన్ను దిగ్భ్రాంతుదిని చేసింది. నీకు సమ్మతమైతే, పెద్దల అంగీకారంతో మన వివాహము జరిగేలా చూస్తాను," అన్నాడు. ఇది విని వీణాధరి, తను పరిహాసమాదించిన యువకుడు సాక్షాత్తు యువరాజేనని గ్రహించింది. మరుక్షణం ఆమె విజయదీపుడి పాదాలకు నమస్కరించింది. "యువరాజులు క్షమించాలి! నేను మహారాణి పరిచారికను. మహారాణి ఆభరణాలు ధరించి చూసుకోవాలన్న చిత్తచాన్చాల్యముతోనూ, మీరెవరో తెలియక తప్పుగా ప్రవర్తించాను. నా తప్పు క్షమించండి!" అని వేడుకున్నది. నిజం తెలుసుకున్న విజయదీపుడు చిరునవ్వుతో, "భయపడకు! నేను మట్టిలోని మాణిక్యం విలువ గ్రహించాలనేగాని కాలదన్నిపోను. నువ్వు పరిచారికవైనా, పరిణయమాడ దలిచాను." అన్నాడు. ఆ మాటలతో తేరుకున్న వీణాధరి, "యువరాజా! మిమ్మల్ని ఒక చిన్న ప్రశ్న అదుగుతాను. నేను వివాహానికి సమాతిన్చాకపోతే, ఏం చేస్తారు?" అన్నది. ఆ ప్రశ్నకు విజయదీపుడు ఎంతగానో ఆశ్చర్యపోయాడు. "యువరాజంత వాణ్ణి అడిగితె, ఏ యువతి కాదనగలదు? నువ్వు అంగీకరించకపోతే, అందుకు కారణం నువ్వు వట్టి ఆహాన్కారివైన అయి వుండాలి, లేదా మూరు?రాలైనా అయి వుండాలి. అలా అయిన పక్షంలో నేను, నిన్ను మించిన అందగత్తెను వివాహమాదగాలను." అన్నాడు. ఆ వెంటనే వీణాధరి, "క్షమించండి, యువరాజా! నేను మిమ్మల్ని వివాహమాడలేను. కారణం, వివాహం మరొకరితో, ఏనాడో నిశ్చయమైపోయింది." అని అక్కడ నుంచి బయలుదేరి, గ్రామచేరి, తనను ప్రేమించిన శివుణ్ణి వివాహమాడింది. బేతాళుడు ఈ కథ చెప్పి, "రాజా, వీణాధరి చిన్నప్పటి నుంచీ రాజకుమారుడిని వివాహమాడాలని కలలు కన్నది కదా! ఆ కళలు నిజమవుతున్న క్షణంలో, చేజేతులా జారవిడుచుకోవడానికి కారణం ఏమిటి? తను ఒక దేశం రాణి కావడానికి అనర్హురాలని గ్రహించడం వల్లనా? మహారాణి, ఆమెలో కళాహృదయం లేదని చిన్నగా మందలించింది. మహారాజు, ఆమెకు ధైర్యంగా వుండడం నేర్చుకోవాలని గట్టిగానే చెప్పాడు. ఇది జరిగాక, వీణాధరి తన స్థాయికి, శక్తిసామర్థ్యాలకు మించిన కార్యం సాధించావూనానని గ్రహించి ఉంటుందా? ఈ సందేహాలకు సమాధానము తెలిసి కూడా చెప్పకపోయావో, నీ తల పగిలిపోతుంది." అన్నాడు. దానికి విక్రమార్కుడు, "వీణాధరి, యువరాజును తిరస్కరించడానికి అవేవీ కారణాలు కావు. ఆమె తను కన్నా కళలు వాస్తవం చేసుకున్నాక, ఇక స్థాయి, శక్తిసామర్థ్యాలు ప్రసక్తే వుండదు. ఆమె, యువరాజును అడిగిన ప్రశ్నకు ఆటను ఇచ్చిన జవాబే, ఆమె అతణ్ణి వివాహమాడ నిరాకరించడానికి ముఖ్య కారణం. వీణాధరి తనతో వివాహమంగీకరించాకపోతే %--% ఆమెను మించిన మరొక అందగత్తెను వివాహమాదగాలనన్నాడు, యువరాజు. దీని అర్థమేమిటంటే %--% ఏదో ఒకనాడు వీనధరిని మించిన సౌందర్యవతి కంట బడితే, యువరాజు ఆమెను భార్యగా చేసుకోగలదు. అప్పుడు వీణాధరి పరిస్థితి హీనమైపోతుంది. ఇది ఆలోచించే, ఆమె తన పగటికలలకు స్వప్తి చెప్పి, తననేన్తగానో ప్రేమిస్తున్న, తండ్రి స్నేహితుడి కొడుకైనా శివుణ్ణి వివాహమాడింది." అన్నాడు.

రాజుకు ఈ విధంగా మౌనభంగం కలగగానే, బేతాళుడు శవంతో సహా మాయమై, తిరి చెట్టెక్కాడు.




## షార్క్ విశేషాలివి!



షార్క్ శరీరంలో ఒక్క ఎముక కూడా ఉండదు. ఎముకల గూడుకు బదులుగా కార్టిలేజ్‌తో శరీరం నిర్మితమై ఉంటుంది. షార్క్‌లు చాలా దృఢమైనవి. ఇతర జీవులతో పోలిస్తే ఇవి వాటి ఆరోగ్యంపై ఎక్కువ శ్రద్ధ చూపిస్తాయి. యాంటీ కేన్సర్ ఔషధాల తయారీలో షార్క్ కార్టిలేజ్ ఉపయోగపడుతుందేమోనని శాస్త్రవేత్తలు పరిశోధనలు జరుపుతున్నారు. షార్క్‌లు 25 ఏళ్ల పాటు జీవిస్తాయి. కొన్ని రకాల షార్క్‌లు మాత్రం వందేళ్ల వరకు జీవిస్తాయని పరిశోధకులు అంటున్నారు. ఇవి గంటలకు 20 నుంచి 40 మైళ్ల వేగంతో ఈదుతాయి. షార్క్‌లు ఎప్పుడూ కదులుతూనే ఉంటాయి. ఒకవేళ కదలకుండా ఉంటే అవి నీటిలో మునిగిపోతాయి. షార్క్‌లు నిద్రపోవు. ఒకవేళ నిద్రపోతున్నట్టు కనిపిస్తే అవి విశ్రాంతి తీసుకుంటున్నట్టుగా భావించాలి. అంతేకానీ అది నిద్ర కాదు. షార్క్ దంతం ఊడిపోతే, ఆ ప్రదేశంలో కొత్త దంతం వస్తుంది. ప్రతి ఎనిమిది రోజులకు వీటికి కొత్త దంతం వస్తూ ఉంటుంది. ఒక షార్క్ జీవితకాలంలో 30 వేల దంతాలు వస్తాయని అంచనా. నీటిలో వచ్చే వైబ్రేషన్స్‌ను షార్క్‌లు సులభంగా పసిగడతాయి. s

## అత్యధిక ఉష్ణోగ్రత నమోదయేది ఇక్కడే!




భూమిపై అత్యధిక ఉష్ణోగ్రత నమోదయ్యే ప్రాంతం ఎక్కడుందో తెలుసా? అమెరికాలోని కాలిఫోర్నియాలో ఉన్న డెత్ వ్యాలీ నేషనల్ పార్క్‌లో. ఆ ప్రాంతం విశేషాలివి...

మన దగ్గర వేసవికాలం మే నెలలో 45 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతుంటాయి. ఆ ఎండకే మనం అల్లాడిపోతుంటాం. అలాంటిది డెత్ వ్యాలీ నేషనల్ పార్క్‌లో ఒళ్లు కాలిపోయేంత వేడి ఉంటుంది. ఇక్కడ 55 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదవుతాయి. ఇప్పటి వరకు భూమిపై ఎక్కువ ఉష్ణోగ్రత నమోదయింది ఈ ప్రాంతంలోనే. దాంతో ఈ ప్రాంతాన్ని సందర్శించడానికి పర్యాటకులు ఆసక్తి చూపుతుంటారు. ఇక్కడ సెల్ఫీలు తీసుకోవడానికి పోటీపడుతుంటారు.

## అర్ధరాత్రి సూర్యుడు ఉదయించే దేశం!



ఆ దేశంలో అర్ధరాత్రి సూర్యుడు ఉదయిస్తాడు. ఏటా నోబెల్ శాంతి బహుమతి ప్రదానం ఆ దేశంలోనే జరుగుతుంది. ఎన్నో ప్రత్యేకతలు కలిగి ఉన్న నార్వే దేశ విశేషాలు ఇవి...

యూరప్ ఖండంలో ఉన్న ఈ దేశాన్ని అధికారికంగా 'కింగ్‌డమ్ ఆఫ్ నార్వే' అని పిలుస్తారు. ఈ దేశ రాజధాని ఓస్లో. దేశంలో అతి పెద్ద నగరం కూడా ఇదే. ప్రపంచంలో ఖరీదైన నగరాల్లో ఇది నాలుగో స్థానంలో ఉంది. ఈ దేశానికి 'అర్ధరాత్రి సూర్యుడు ఉదయించే దేశం'గా పేరుంది. మే చివరి నుంచి జూలై చివరి వరకు రోజులో దాదాపు 20 గంటలు సూర్యకాంతి ఉంటుంది. ప్రపంచలో అతి పొడవైన రోడ్ టన్నెల్ నార్వేలోనే ఉంది. ఈ టన్నెల్ పొడవు 24.5 కి.మీ. ఈ టన్నెల్ నిర్మాణం కోసం 800 కోట్లు ఖర్చు చేశారు. వింటర్ ఒలింపిక్ గేమ్స్‌లో నార్వే క్రీడాకారులు అత్యధిక పతకాలు గెలుచుకొని సత్తా చాటుతుంటారు. ఏటా లండన్‌కు క్రిస్మస్ ట్రీ నార్వే నుంచే వెళుతుంది. రెండో ప్రపంచ యుద్ధంలో సహాయం చేసినందుకు కృతజ్ఞతగా బ్రిటన్‌కు క్రిస్మస్ ట్రీని అందిస్తూ ఉంటుంది.

## వెయ్యేళ్ల నాటి దిగుడు బావి!



ఈ బావిని వెయ్యేళ్ల క్రితం నిర్మించారు. బావిలోకి దిగడానికి నిర్మించిన మెట్లు ఇప్పటికీ చెక్కు చెదరకుండా ఉన్నాయి. రాజస్థాన్‌లోని అభనేరి గ్రామంలో ఉన్న బావి విశేషాలు ఇవి. 8వ శతాబ్దంలో నికుంభ రాజ వంశీయుల పాలనలో ఈ బావి నిర్మాణం జరిగింది. ఈ బావి లోతు ఎంతో తెలుసా? 13 అంతస్థుల భవనాన్ని ఈ బావిలో పెడితే మునిగిపోతుంది. ఈ బావిలోకి దిగడానికి 3500 మెట్లు నిర్మించారు. ఈ బావిలోకి దిగడానికి మూడువైపులా మెట్లు నిర్మించారు. నాలుగో వైపు అందమైన మంటపాలు ఉన్నాయి. బావి సమీపంలోని రాజ నివాసం, ప్రదర్శనల కోసం ఏర్పాటు చేసిన వేదిక ఇప్పటికీ ఉన్నాయి. బావి సమీపంలోనే హర్షత్ మాత ఆలయం ఉంది. ఇక్కడికి వచ్చే భక్తులు బావిలోని నీటితో కాళ్లు, చేతులు శుభ్రం చేసుకున్నాకే ఆలయంలోకి వెళ్లే వారు. 10వ శతాబ్దంలో మహమ్మద్ గజినీ ఈ ఆలయాన్ని ధ్వంసం చేశారు. ఇప్పటికీ శిథిల ఆలయ ఆనవాళ్లు కనిపిస్తాయి. ప్రజలకు నీటి సరఫరా కోసం ఈ బావిని తవ్వించారు.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS H-NO 1-6-155/43/45/4
NANDI NAGAR POST : MANDAL DIST : MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101